మనం

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

సోమవారం । 8 । జూన్। 2026 పేజీలు: 7




## సామాన్యుడికి మరోసారి షాక్

# వంట గ్యాస్ భారం




**ఏకంగా రూ.29 పెరిగిన ధర**

**మూడు నెలల్లో రెండోసారి పెరిగిన సిలిండర్ ధర!**

పెరుగుదల అనంతరం ప్రధాన నగరాల్లో తాజా ధరల వివరాలు..

(14.2 కేజీల సిలిండర్)



2

సిద్దిపేట జిల్లాలో మధ్యతరగతి కుటుంబ బడ్జెట్ ఇప్పటికే అస్తవ్యస్తం కాగా నిత్యావసర ధరల పెరుగుదల, ద్రవ్యోల్బణంతో ఇప్పటికే సతమతమవుతున్న సామాన్య ప్రజలపై ప్రభుత్వ రంగ చమురు సంస్థలు మరో భారీ భారాన్ని మోపాయి.

*గ్యాస్ కష్టాలను ఆసరాగా చేసుకుని గ్యాస్ ను పక్క దారి పట్టిస్తు అక్రమంగా అధికరేట్లకు విక్రయిస్తున్న సిద్దిపేట గ్యాస్ ఏజెన్సీలు మార్కెట్లో నెలకొన్న పరిస్థితులు, సంక్షోభం కారణంగా దేశీయంగా గృహ వినియోగ సిలిండర్ల ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నాయి.*



# కల్కి భగవాన్ కల్యాణోత్సవంలో పాల్గొన్న జగ్గారెడ్డి

2

*సంగారెడ్డి పట్టణం లో పిఎస్ఆర్ గార్డెన్ లో కల్కి భగవాన్ భక్త బృందం ఆధ్వర్యం లో కల్కి భగవాన్ మూర్తులకు కల్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీ పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి హాజరయ్యారు. కల్కి భగవాన్ దంపతుల విగ్రహ మూర్తులకు పూలమాలలు సమర్పించారు.*





## సంగారెడ్డిలో ఘనంగా

# టిఆర్ఎస్ జండా పండగ

*సంగారెడ్డి జిల్లా కేంద్రంలో తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జెండా పండుగ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ కలగూర దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి ఈ మహా జన సమీకరణ సభకు ముఖ్య అతిథిగా కల్వకుంట కవిత హాజరైన పార్టీకి జెండాను ఆవిష్కరించారు.*

2



# సంగారెడ్డిలో ఘనంగా టిఆర్ఎస్ జండా పండగ

## ఉచిత విద్య వైద్యమే మా లక్ష్యం కల్వకుంట కవిత.









సంగారెడ్డి జూన్ 7 మనం న్యూస్ ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా కేంద్రంలో తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జెండా పండుగ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ కలగూర దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి ఈ మహా జన సమీకరణ సభకు ముఖ్య అతిథిగా కల్వకుంట కవిత హాజరైన పార్టీకి జెండాను ఆవిష్కరించారు. చరిత్ర ఉన్న సంగారెడ్డి జిల్లా యువత తెలుసుకోవాలని సభను ఉద్దేశించి కల్వకుంట కవిత మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాకు ఘనమైన చరిత్ర ఉందని 1969 తెలంగాణ ఉద్యమం ఈ గడ్డపైని రగిలి ఒపొందు కొందని ఆనాటి ఉద్యమ చరిత్ర. గతంలో అసలు తెలంగాణ ఎక్కడ ఉందా అని ప్రశ్నించారు వారికి ఒక మానవాలుగా నిలిచింది తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ ద్వారా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకి తీసుకెళ్లి అభివృద్ధిని మరింత బలోపేతం చేస్తామని అన్నారు కల్వకుంట్ల కవిత విద్యారంగా పూర్తిగా విఫలమైందని రాష్ట్రంలో ఎన్నో పార్టీలు ఉన్నప్పటికీ లేదా మధ్యతరగతి ప్రజల శ్రేయస్ కోసం కొత్త పార్టీని స్థాపించాల్సి వచ్చిందని కవిత స్పష్టం చేశారు. గత 30 సంవత్సరాలుగా రాష్ట్రాన్ని ఏలుతున్న మూడు ప్రధాన పార్టీలు ప్రజలకు కనీస విద్యా అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రుల దుస్థితిపై ఆమె తీవ్ర స్థాయి ధ్వజం ప్రమాదవశాత్తు ఎవరైనా ఆసుపత్రి చేస్తే ప్రభుత్వ దావకానులో సూది ఉంటే దూది ఉండదని దూది ఉంటే సూది లేదని పరిస్థితి నెలకొందని అన్నారు అందుకే రాష్ట్ర పిల్లల భవిష్యత్తు కోసం నేను టిఆర్ఎస్ పార్టీని స్థాపించాననిచ్చారు. తెల్లాపూర్ శాసనసభ్యులు హామీ రాబోయే ఎన్నికల్లో తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉచిత విద్య ఉచిత వైద్యం అందించడానికి ప్రజల హక్కుగా మారుస్తానని కవిత హామీ ఇచ్చారు ఒకవేళ మా ప్రభుత్వం వచ్చాక నేను ఇచ్చిన మాట తప్పితే నన్ను తెల్లాపూర్ శాసన దగ్గరే కట్టేసి రాళ్లతో కొట్టండి అని అన్నారు. ఆమె బాగు సవాల్ విశారు వంశ చైర్మన్ సిద్ధాంతమే తమ టిఆర్ఎస్ పార్టీ సిద్ధాంతామని ఈ సందర్భంగా ప్రకటించారు స్థానిక నాయకత్వంపై నిప్పులు సంగారెడ్డి ప్రాంతంలో ఉన్న ల్యాండ్ మార్క్ ప్రాజెక్ట్ సింగును పాలకుడు పూర్తిగా పట్టించుకోవడం వల్లే ప్రస్తుతం అది పొంగిపోయిందని ఈ ప్రమాదం పడిందని ఆందోళన వ్యక్తం చేశారు గుప్పించారు రఘునందన్ రావు లాంటి ఇద్దరు నాయకులు ఉన్న ఎవరు ఏం చేస్తున్నారని తెలియని పరిస్థితి నెలకొందని అన్నారు జహీరాబాద్ బుల్లెట్ ట్రైన్ విషయంపై రఘునాథన్ రావు నోరు మెదపడం లేదని విమర్శించారు. అలాగే అందులో ఒక మంత్రి బావ బామ్మర్ది 24 భూమిని కబ్జా చేసిన అడిగే నాథుడు లేదని పటాన్చెరు ఎమ్మెల్యే అసలు ఏ పార్టీలో ఉన్నారో కూడా ప్రజలకు తెలియడం లేదని ఎదవ చేశారు. మన ప్రాంతాన్ని ప్రేమించే ప్రాంతీయ పార్టీ ద్వారానే అభివృద్ధి సాధ్యమని టిఆర్ఎస్ పార్టీని ప్రజలు తాను ఇంటిపాటిగా ఆదరించాలని కోరారు భారీగా తరలివచ్చిన నేతలు కార్యకర్తలకు ఈ జెండా పండుగ కార్యక్రమాన్ని జిల్లా ఇన్చార్జి బాలయ్య నియోజకవర్గ ఇన్చార్ శ్రీనివాస్ రెడ్డి ముఖ్య నాయకులు కరుణాకర్ నితిన్ శ్రీకాంత్ కేటీఆర్ యువసేన అధ్యక్షుడు గోపాల్ రెడ్డితో పాటు భారీ సంఖ్యలో మహిళలు యువత యువకులు పాల్గొన్నారు ఈ కార్యక్రమాలు కోలాటం జెండాలు పండగలకు సంగారెడ్డి జిల్లా కేంద్ర ం బంతి వనంగా మారిందని పేర్కొన్న

# సామాన్యుడికి మరోసారి షాక్
# వంట గ్యాస్ భారం

## ఏకంగా రూ.29 పెరిగిన ధర
## - మూడు నెలల్లో రెండోసారి పెరిగిన సిలిండర్ ధర!
## - పెరుగుదల అనంతరం ప్రధాన నగరాల్లో తాజా ధరల వివరాలు.. (14.2 కేజీల సిలిండర్)



సిద్దిపేట రిపోర్టర్, జూన్07 మనం న్యూస్: సిద్దిపేట జిల్లా లో మధ్యతరగతి కుటుంబ బడ్జెట్ ఇప్పటికే అస్తవ్యస్తం కాగా నిత్యావసర ధరల పెరుగుదల, ద్రవ్యోల్బణంతో ఇప్పటికే సతమతమవుతున్న సామాన్య ప్రజలపై ప్రభుత్వ రంగ చమురు సంస్థలు మరో భారీ భారాన్ని మోపాయి.

గ్యాస్ కష్టాలను ఆసరాగా చేసుకుని గ్యాస్ ను పక్క దారి పట్టిస్తు అక్రమంగా అధికరేట్లకు విక్రయిస్తున్న సిద్దిపేట గ్యాస్ ఏజెన్సీలు

మార్కెట్లో నెలకొన్న పరిస్థితులు, సంక్షోభం కారణంగా దేశీయంగా గృహ వినియోగ సిలిండర్ల ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నాయి.

జూన్ 7 (ఆదివారం) అర్ధరాత్రి నుంచే ఈ పెరిగిన ధరలు అమల్లోకి వచ్చాయి.తాజా నిర్ణయంతో గృహావసరాలకు ఉపయోగించే 14.2 కేజీల డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధరపై రూ. 29 మేర పెరిగింది. కేవలం మూడు నెలల వ్యవధిలోనే వంట గ్యాస్ ధర పెరగడం ఇది రెండోసారి కావడం గమనార్హం (గత మార్చి 7న సిలిండ్ప ఏకంగా రూ. 60 పెంచారు).

### మధ్యతరగతి వంటగదిలో మంట:

ఈ తాజా పెంపుతో సిద్దిపేట లో డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధర రూ. 994 మార్కును దాటింది. రవాణా ఖర్చులు, స్థానిక పన్నులు తోడైతే వినియోగదారుడి చేతికి వచ్చేసరికి ఈ ధర వెయ్యి రూపాయలకు చేరువ కానుంది. ఒకవైపు ఎండ తీవ్రత, మరోవైపు స్కూళ్ల రీ-ఓపెనింగ్ ఖర్చులతో సగటు మధ్యతరగతి కుటుంబ బడ్జెట్ ఇప్పటికే అస్తవ్యస్తం కాగా, ఇప్పుడు వంట గ్యాస్ ధర కూడా పెరగడం 'గోరుచుట్టుపై రోకటిపోటు'లా మారిందని సిద్దిపేట సామాన్య ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




# కల్కి భగవాన్ కల్యాణోత్సవంలో
# పాల్గొన్న జగ్గారెడ్డి

సంగారెడ్డి జూన్ 7 మనం న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డి పట్టణం లో పిఎస్ఆర్ గార్డెన్ లో కల్కి భగవాన్ భక్త బృందం ఆధ్వర్యం లో కల్కి భగవాన్ మూర్తులకు కల్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీ పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి హాజరయ్యారు. కల్కి భగవాన్ దంపతుల విగ్రహ మూర్తులకు పూలమాలలు సమర్పించారు.


ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ కల్కి భగవాన్ కృపా కటాక్షాలు ప్రజలందరి పై ఉండాలని , ప్రజలందరూ సుఖ శాంతులతో జీవించాలని ఆకాక్షించారు. ప్రతీ ఏటా క్రమం తప్పకుండా కల్యాణం నిర్వహిస్తున్న కల్కి భగవాన్ భక్త బృందాన్ని ఆయన అభినందించారు.

కల్కి భగవాన్ ఆలయ కోసం స్థలాన్ని సేకరించామని , ఆలయ నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నామని నిర్వాహకులు జగ్గారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఆలయ నిర్మాణం కోసం తన పూర్తి సహకారాన్ని అందిస్తానని ఈ సందర్భంగా కల్కి భక్త బృందానికి జగ్గారెడ్డి హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, కల్కి భక్త బృంద సభ్యులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.







# విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

### 36 ఏళ్ల తరువాత ఆత్మీయ కలయిక

నంగునూరు జూన్ 07 మనం న్యూస్:- సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో మూడున్నర దశాబ్ధాల పూర్వ విద్యార్థులు కలుసుకుని ఆత్మీయంగా పలకరించుకున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇందుకు వేదికైంది. 1989-90 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం కలుసుకున్నారు. ఎస్.ఎస్.సి. పూర్తయిన 36 సంవత్సరాల తరువాత పూర్వ విద్యార్థులు చదువుకున్న పాఠశాలలో ఆదివారం కలుసుకున్నారు. తమ చిన్ననాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆనందోత్సాహాల ఉత్సాహంగా గడిపారు. చాలా కాలం తర్వాత కలుసుకున్న విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. విద్యార్థి దశలో జరిగిన సంఘటనలు, గురువుల బోధనలు, పాఠశాల రోజుల్లోని మధుర అనుభూతులను స్మరించుకున్నారు. కొందరు విద్యార్థులు తమ వృత్తి, ఉద్యోగ, కుటుంబ జీవిత విశేషాలను పంచుకున్నారు. ఆత్మీయ వాతావరణంలో కొనసాగిన ఈ సమావేశంలో తమకు



విద్యాబుద్ధులు నేర్పిన గురువులు ఎల్లంకి రామచంద్రా రెడ్డి, ఆనందయ్యలను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. సహ విద్యార్థులను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ కాలం ఎంత మారినా పాఠశాల రోజుల స్నేహాలు, అనుబంధాలు ఎప్పటికీ చెరిగిపోవన్నారు. ఇలాంటి సమ్మేళనాలు పాత స్నేహాలను పునరుద్ధరిస్తాయన్నారు. పరస్పర సహకారం, అనుబంధాలను మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి జ్ఞాపికలు అందజేశారు. సామూహికంగా దిగిన ఫోటోలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చ అందరూ కలిసి సామూహిక భోజనాలు చేసి ఆనందంగా గడిపారు. 36 సంవత్సరాల తర్వాత జరిగిన తమ ఆత్మీయ సమ్మేళనం తమలో కొత్త ఉత్సాహాన్ని నింపిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి అయిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు గుండా వేణుగోపాల్, పూర్వ విద్యార్థులు గుగ్గిల రవి, దేవులపల్లి కనకయ్య, మల్యాల సత్యం, మల్యాల అశోక్, బండోజు శ్రీనివాస్, ఎండి రహీం పాషా, ఎండి బషీరుద్దీన్, ఇరుకుల్ల పోశెట్టి, వల్లపు రెడ్డి భాస్కర్ రెడ్డి, కరెడ్ల వెంకటరెడ్డి, జాగిరి జయరాములు, రాఘవరావు, తిరుమణి సాయిరాం, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, సూరయ్య గౌడ్, వసంత, సరోజన, స్వరూప, యశోద, జయలక్ష్మి, రమాదేవి పలువురు మిత్రులు పాల్గొన్నారు.

# నియో సిటీ రఘునాథ్ వెంచర్లో అక్రమాలు

**ప్రభుత్వ ఆదాయానికి గండి**

**వాగులు పూడ్చి వెంచర్ ఏర్పాటు**

**వెంచర్ల రోడ్డు ఏర్పాటుకోసం ప్రభుత్వ భూమిలో నుండి మట్టి తరలింపు**

**విద్యుత్ అనుమతులు లేకుండా పనులు**

**రోడ్లకు చెట్లు అడ్డు ఉన్నాయని ఫారెస్ట్ అనుమతి లేకుండానే చెట్లు నరికివేత**

**మునిదేవుని పల్లి 92 ప్రభుత్వ భూమిలో నుండి ఎర్రమట్టి వెంచర్లకు తరలింపు**

**వెంచర్ పనులు పూర్తికాకముందే 105 ప్లాట్లు అమ్మకానికి సిద్ధం**

**సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి**



కొండాపూర్ మనం న్యూస్ జూన్ 7. 2026: మునిదేవునిపల్లి శివారులో గల సర్వే నెంబర్ 85,86,87లో 7 ఎకరాలకు పైగా నియో సిటీ,రఘునాథ్ పేరుతో రెవెన్యూ, ఇరిగేషన్, విద్యుత్, ఫారెస్ట్, పంచాయితీ, అధికారుల అనుమతులు లేకుండానే కేవలం హెచ్ఎండిఏ అనుమతితో మిగతా సంబంధిత అధికారుల అనుమతులు లేకుండానే ముని దేవుని పల్లి గ్రామ సర్వేనెంబర్ 92 లో నుండి ఎలాంటి అనుమతులు లేకుండా దాదాపు వందల ట్రిప్పులు ఎర్ర మట్టి వెంచర్ రోడ్డు నిర్మాణం కొరకు రాత్రి వేళల్లో వెంచర్లకు తరలించారు. అక్రమాలకు పాల్పడ్డ వెంచర్ యజమాన్యంపై రెవెన్యూ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### వెంచర్ రోడ్లకు అడ్డంగా ఉన్న చెట్లు నరికివేత

రోడ్డుకు అడ్డంగా ఉన్న టేకు, మామిడి తదితర చెట్లను ఫారెస్ట్ అధికారుల అనుమతులు లేకుండానే జెసిబి సహాయంతో తీసి వాగు పక్కన నెట్టేశారు.

### అనుమతి లేకుండానే విద్యుత్ వాడకం

విద్యుత్ అధికారుల అనుమతులు లేకుండానే వ్యవసాయ విద్యుత్ సహాయంతో అగ్రికల్చర్ బోర్ తో నాన్ అగ్రికల్చర్ పనులు చేస్తున్నారు. వీరిపై విద్యుత్ అధికారులు విద్యుత్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలి.

### వెంచర్ రహదారికి అడ్డు ఉన్నాయని వాగులు మూసివేత

వెంచర్ లోకి వెళ్లడానికి వాగులు,కాలువలు అడ్డుగా ఉన్నాయని వాటిని పూర్తిగా మూసివేసి వెంచర్ పనులు కొనసాగిస్తున్నారు అసలే ఇది వర్షాకాలం కావడంతో భారీ వర్షాలు కురిసినప్పుడు వాగులలో నుంచి వచ్చే నీరు కాలువలలో వచ్చే నీరు ఎక్కడికి వెళ్లకుండా అడ్డుకట్ట వేశారు. దీనిపై ఇరిగేషన్ అధికారులు వెంటనే స్పందించి వారిపై తగు చర్యలు తీసుకోవాలి.

### పంచాయతీ ఇవ్వవలసిన పది శాతం భూమిమెక్కడ?

ఒక వెంచర్ ఏర్పాటు చేయాలంటే గ్రామపంచాయతీకి 10శాతం మాడికేజ్ భూమి లేకుండానే వెంచర్ ఏర్పాటు చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. వీటిపై పంచాయతీ అధికారులు విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలి.







# శ్రీ రంగనాథ స్వామి ఆలయంకు విరాళం

### విరాళం అందించిన యువనేత వినయ్ గౌడ్

మనం న్యూస్ వట్పల్లి మే 07:- ఆందోల్ లోని ప్రసిద్ధిగాంచిన శ్రీ రంగనాథ స్వామి ఆలయంకు వట్పల్లి మండలంలోని కెరూర్ గ్రామ వాస్తవ్యులు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దపట్ల వినయ్ గౌడ్ ఒక లక్ష యాభై వెయిల రూపాయల (1,50,000) విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారాన్ని అందించమన్నారు. ఈ ప్రాంతమంతా సుభిక్షంగా సస్యశ్యామలంగా ఉండాలని ఆకాంక్షించారు. రైతుల పంటలు సమృద్ధిగా, అధిక దిగుబడిని పొందాలని, ప్రజలందరిపై స్వామి వారి ఆశీస్సులు ఉండాలని భగవంతుడ్ని వేడుకున్నట్లు చెప్పారు. వారికి వారి కుటుంబ సభ్యులకు శ్రీ రంగనాథ స్వామి



వారి ఆశీస్సులుండాలని పురోహితులు ఆశిర్వచనాలు అందించారు. భక్తుల సౌకర్యార్థం జరుగుతున్న అభివృద్ధి పనులకు విరాళాలు అందించడం హర్షణీయమని ఆలయ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేసారు. గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందించారు. ఆలయ అభివృద్ధి మరియు ఆధ్యాత్మిక సేవల పట్ల ఆయన చూపిన అంకితభావం ఆదర్శప్రాయమని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రామకృష్ణ, యూత్ కాంగ్రెస్ నాయకులు సాయి గౌడ్, శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# నాచగిరిలో భక్తుల రద్దీ

వర్గల్ జూన్ 7 మనం న్యూస్: కోరిన వారికి కోరికలు తీర్చే కొంగుబంగారంగా విరాజిల్లుతున్న నాచగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ఆదివారం వారాంతపు సెలవు కావడంతో భక్తుల రద్దీ భారీగా పెరిగింది. వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సేవాసమితి సభ్యులతో సేవతోపాటు ఆలయ కార్యనిర్వాహణాధికారి రంగాచారి పర్యవేక్షణలో సిబ్బందితో కలిసి పలు ఏర్పాట్లను చేసి భక్తులకు సౌకర్యాలను కల్పించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.





## గోశాలలో సత్యనారాయణ వ్రతం

జహీరాబాద్ జూన్ 7 మనం న్యూస్: జహీరాబాద్ మండలం కొత్తూరు (బి) గ్రామ శివారులోని శ్రీ సిద్దేశ్వర గోశాలలో ఆదివారం నాడు స్థానిక పారిశ్రామిక వేత్త భగవాన్ జాదవ్ కుటుంబం సత్యనారాయణ వ్రత పూజా కార్యక్రమం నిర్వహించారు. స్థానిక పురోహితులు వేణు పంతులు సత్యనారాయణ పూజా కార్యక్రమం క్రతువును నిర్వహించగా భగవాన్ జాదవ్ సతీమణి ఉమా జాదవ్, వినాయక్ జాదవ్, దివ్య జాదవ్, లక్ష్మి వెంకటేష్ జాదవ్, ఆకాంక్ష జాదవ్, లక్ష్మి బాయి, రాణా ప్రతాప్, స్మిత, మోహన్ రెడ్డి, సంగీత రెడ్డి, మానస రెడ్డి, గణేష్, పల్లె ప్రవీణ్, గొల్ల బస్వరాజ్, చొక్కారం సంగమేశ్వర్, రతన్ సార్డా, వందన సార్డా, ఎన్నం రఘు తదితరులు పాల్గొన్నారు.

## ఈదురు గాలులకు విరిగిన చెట్లు

**వెంటనే స్పందించిన అక్కన్నపేట పోలీసులు**



అక్కన్నపేట మండలం జూన్ 07 మనం న్యూస్: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నుండి అక్కన్నపేట మండలానికి వెళ్లే ప్రధాన రహదారిలోని జనగామ క్రాస్ వద్ద ఆదివారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షం కారణంగా చెట్లు విరిగి రోడ్డుపై పడటంతో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

సమాచారం అందుకున్న వెంటనే అక్కన్నపేట పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని ట్రాక్టర్ డోజర్ సహాయంతో రోడ్డుపై పడిన చెట్లను తొలగించారు. అనంతరం ట్రాఫిక్ను క్రమబద్ధీకరించి వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు.

వర్షం కారణంగా ఏర్పడిన సమస్యను తక్షణమే పరిష్కరించి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టిన అక్కన్నపేట పోలీస్ సిబ్బందిని స్థానికులు, వాహనదారులు అభినందించారు. పోలీసులు వేగంగా స్పందించి రహదారిపై పడిన చెట్లను తొలగించడంతో ప్రమాదం తప్పిందని ప్రయాణికులు పేర్కొన్నారు.



# గడిలో కొత్త బోరును ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టరు సిద్దం ఉజ్వల్ రెడ్డి

**పాల్గొన్న మున్సిపల్ ఛైర్మన్ మొహమ్మద్ యూనుస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కండెం నర్సిములు, కౌన్సిలరు ఎస్డీ అతీఖ్**



జహీరాబాద్ జూన్ 7 మనం న్యూస్: జహీరాబాద్ పట్టణంలోని గడి మొహల్లా 13వ వార్డులో ఆ వార్డు కౌన్సిలరు సయ్యద్ అతీఖ్-ఉర్-రహమాన్ హఖ్ఖానీ తన స్వంత నిధులతో వేసిన కొత్త బోరును కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టరు సిద్దం ఉజ్వల్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించా రు. ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న విషయాన్ని స్థానికులు కౌన్సిలరు సయ్యద్ అతీఖ్-ఉర్-రహమాన్ హఖ్ఖానీ దృష్టికి తీసుకెళ్లగా, ఈ విషయమై కౌన్సిలరు వెంటనే స్పందించి కొత్త బోరును వేయించి, కొత్త కరెంటు మోటరు కూడా బిగింపజేసి, ఉజ్వల్ రెడ్డి చేతుల మీదుగా ఆ బోరుమోటరును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ ఛైర్మన్ మొహమ్మద్ యూనుస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కండెం నర్సిములు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పథకాల సంక్షేమ ప్రయోజనాలను ప్రజల ఇంటి వద్దకే తీసుకురావడానికి, ప్రాథమిక ప్రజా సౌకర్యాలను కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, స్థానిక కౌన్సిలరు సయ్యద్ అతీఖ్-ఉర్-రహమాన్ హఖ్ఖానీ స్వంత నిధులతో బోరు, బోరు మోటరు వేయించి, తాగునీటి సౌకర్యం కల్పించడం గొప్ప విషయమని అన్నారు. స్థానిక మున్సిపల్ కౌన్సిలరు సయ్యద్ అతీఖ్-ఉర్-రహమాన్ హఖ్ఖానీ, కాంగ్రెస్ నాయకుడు సయ్యద్ వాజీద్ హఖ్ఖానీలు మాట్లాడుతూ వార్డు ప్రజల అవసరాలను బట్టి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. వార్డు ప్రజలు కూడా తమ బస్తీ సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మున్సిపల్ మాజీ ఛైర్మన్



మంకాల్ సుభాష్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ నాయకులు మొహమ్మద్ ఇనాయత్ అలీ, జమీల్ అహ్మద్, అరుణ్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, నాగిరెడ్డి, వసీం గౌరీ, తదితరులు పాల్గొన్నారు.

## అడ్వాన్స్డ్ ఫ్యాషన్ డిజైనింగ్,టైలరింగ్ శిక్షణకు దరఖాస్తులకు ఆహ్వానం..

**హుస్నాబాద్ నియోజకవర్గంలోని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు..**

**150మందికి మూడు నెలలపాటు శిక్షణ..**

హుస్నాబాద్ జూన్ 7 మనం న్యూస్: హుస్నాబాద్:జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో,బీఎంకే ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ వారి సౌజన్యంతో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా మూడు నెలల పాటు అడ్వాన్స్డ్ ఫ్యాషన్ డిజైనింగ్,టైలరింగ్ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నాబార్డ్ జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పెండ్లి సంపత్ కుమార్ తెలిపారు.ఈ శిక్షణ తరగతులు సోమవారం నుండి హుస్నాబాద్లోని జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యాలయంలో ప్రారంభమవుతాయని చెప్పారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఆసక్తి కలిగిన మహిళలు రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు,ఎస్ఎస్సీ మెమో జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులతో జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవలసిందిగా కోరారు.



## మన గల్లీ - మన బాధ్యత

**27వ వార్డులో స్వచ్ఛత కోసం కౌన్సిలరు నామా శ్రవంతి పిలుపు**

జహీరాబాద్ జూన్ 7 మనం న్యూస్: మన గల్లీ - మన బాధ్యత అనే నినాదంతో 27వ వార్డులో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు గాను ఆ వార్డు కౌన్సిలరు నామ స్రవంతి రవి కిరణ్ గుప్తా సుభాష్ గంజ్ ప్రాంతంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి ఇల్లు ఎలాగైతే పరిశుభ్రంగా ఉంటుందో, మన గల్లీలను కూడా అంతే పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరి పై ఉందని ఆమె ఈ సందర్భంగా స్పష్టం చేశారు. వార్డులో నివసిస్తున్న ప్రజలకు పారిశుధ్యంపై అవగాహన కల్పించేందుకు, ఆమె స్థానిక మహిళలతో కలిసి వార్డులోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ప్రజలు తమ ఇళ్ల నుంచి వెలువడే చెత్తను ఎక్కడ పడితే అక్కడ పడవేయకుండా, మున్సిపాలిటీకి చెందిన చెత్త సేకరణ వాహనాల్లోనే వేయాలని ఆమె ప్రజలను కోరారు. వార్డులో పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఆరోగ్యకరమైన జీవనశైలి సాధ్యమవుతుందని, అందుకు స్థానికులందరూ సహకరించాలని కౌన్సిలర్ విజ్ఞప్తి చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో స్థానిక మహిళలు పాల్గొన్నారు. కౌన్సిలర్ చేపట్టిన ఈ స్వచ్ఛత కార్యక్రమంలో తాము పూర్తిగా భాగస్వామ్యం అవుతామని, చెత్తను నిర్ణీత వాహనాల్లోనే వేస్తామని స్థానిక మహిళలు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం స్థానికులలో పారిశుధ్యం పట్ల కొత్త చైతన్యాన్ని నింపుతోందని, భవిష్యత్తులో కూడా ఇటు వంటి కార్యక్రమాల ద్వారా వార్డును ఆదర్శ వంతంగా తీర్చిదిద్దుతామని కౌన్సిలర్ స్రవంతి పేర్కొన్నారు. కార్యక్రమంలో జవాన్ శ్రీధర్, రిసోర్స్ పర్సన్ లక్ష్మి, స్వయం సహాయక సంఘం సభ్యులు, మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు..



# శ్రీ మురళీకృష్ణ ఆలయంలో అఖండనామ భజన కార్యక్రమం

**భారీ సంఖ్యలో పాల్గొన్న భక్తులు**

**అందరినీ ఆకట్టుకున్న కోలాటం**

గజ్వేల్ జూన్ 7 మనం న్యూస్ : గజ్వేల్ పట్టణంలోని శ్రీ మురళీకృష్ణ ఆలయంలో అఖండనామ భజన కార్యక్రమాన్ని ఆదివారం నాడు ఘనంగా నిర్వహించడం జరిగింది. అధిక మాసం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని శ్రీ మురళీకృష్ణ ఆలయం సుందర సత్సంగ భవనంలో నిర్వహించారు. అధికమాసం సందర్భంగా నాలుగు ఆదివారాలుగా ఈ అఖండనామ సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఉప్పల వెంకటేశం, ఎలగందుల రామచంద్రం,దూబకుంట మైత్రాములు, అత్తిలి లక్ష్మయ్య అంతునూరి శివకుమార్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూజ్య గురుదేవులు శ్రీశ్రీశ్రీ స్వామి సుందర చైతన్యానందుల వారి దివ్య ఆశీస్సులతో పట్టణంలోని మురళీకృష్ణ ఆలయం సుందర సత్సంగ్ భవనంలో అధికమాసం సందర్భంగా నాలుగు ఆదివారాలు అఖండనవ భజన కార్యక్రమాన్ని ఉదయం ఎనిమిది గంటల నుండి రాత్రి 8 గంటల వరకు నిర్వహించడం జరిగింది. ఓం నమో భగవతే వాసుదేవాయ అనే నామ సంకీర్తనతో అందరూ



భక్తిపార్వశ్యంలో మునిగిపోయారు. దీనిలో భాగంగానే గత అధికమాసం ప్రారంభమైనప్పటి నుండి ప్రతిరోజు ఒకరి ఇంటిలో భజన కార్యక్రమం తో పాటు విష్ణు సహస్రనామ పారాయణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో



తడకమట్ల జైహింద్ ఉప్పల మధుసూదన్ దారా రామచంద్రం, తొగుట శ్రీనివాస్ , బండి శ్రీనివాస్, బండి వెంకట నరసయ్య, కాశీనాథ్,ఉప్పల పద్మ అంతునూరి వినోద,ఎలగందుల బాలమణి, దూబకుంట నాగమణి,అత్తిలి పద్మ, ధారా విజయ, ఉప్పల రాధా, తోపాటు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భక్తులు ఆడిన కోలాటం అందరిని ఎంతగానో అలరించింది. భక్తులందరికీ మధ్యాహ్నం భోజన కార్యక్రమాన్ని కూడా ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేయడం జరిగింది.



# పేదలకు వైద్య సహాయం చేయడమే మా లక్ష్యం

**ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ చైతన్య ఆనంద్**



గజ్వేల్ జూన్ 7 మనం న్యూస్. పేదలకు వైద్య సహాయ సహకారాలు అందించడమే మా లక్ష్యమని ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ చైతన్య ఆనంద్ తెలిపారు. ఆదివారం నాడు గజ్వేల్ మండలం గిరిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ గజ్వేల్ పట్టణంలోని లైఫ్ క్యూర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారము ఒక గ్రామంలో క్యాంపును నిర్వహించడం జరుగుతుందని ఆ ఊర్లో నిర్వహించే క్యాంపుకు వచ్చిన రోగులకు చికిత్స నిర్వహించడంతోపాటు ఉచితంగా మందులను కూడా పంపిణీ చేస్తున్నామని, అలాగే వారికి కావలసిన చిన్నచిన్న రక్త పరీక్షలు కూడా అక్కడనే నిర్వహించి వారికి ఆరోగ్య సూచనలు అందిస్తున్నామన్నారు. ముఖ్యంగా ఆర్థోపెడిక్ సమస్యలు ఉంటే ఎవరైనా సరే క్యాంపులో వచ్చిన వారికి తమ లైఫ్ క్యూర్ హాస్పిటల్ వద్దకు వచ్చినట్లయితే ఆసుపత్రిలో చాలా తక్కువ ధరకే చికిత్స నిర్వహిస్తామని సూచించారు. గ్రామాల్లో చాలామంది పేద రోగులు ఉన్నారని వారిని గుర్తించి వారికి సరియైన చికిత్స అందించడంతోపాటు సలహాలు సూచనలు ఇచ్చి వారికి ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా డాక్టర్ చైతన్య ఆనంద్ తెలిపారు. ఈ చికిత్స శిబిరంలో డాక్టర్ అఫ్రోజ్ హుస్సేన్, డాక్టర్ శివకుమార్, సిబ్బంది ప్రవీణ్ కుమార్, అనూష, ప్రవీణ్,దినేష్, గోపాల్, పల్లవి, సౌమ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు. గిరిపల్లి గ్రామంలో నిర్వహించిన ఉచిత చికిత్స శిబిరంలో సుమారు 100 మంది వరకు రోగులు తమ ఆరోగ్య సమస్యలను తెలిపి సలహాలు సూచనలు తీసుకోవడం జరిగిందని సర్పంచ్ పోసాని రమేష్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైఫ్ క్యూట్ హాస్పిటల్ డాక్టర్లు తమ గ్రామానికి వచ్చి ప్రజలకు ఉచితంగా చికిత్స నిర్వహించడంతో పాటు మందులు అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని అప్పుడప్పుడు తమ గ్రామంలో క్యాంపులు నిర్వహించాలని ఆయన ఈ సందర్భంగా డాక్టర్లను కోరారు.



## ఆకస్మికంగా మృతి చెందిన ఉపాధ్యాయురాలి కుటుంబ సభ్యులకు లక్షా రూపాయల చెక్కు పంపిణీ

జహీరాబాద్ జూన్ 7 మనం న్యూస్: విధులు నిర్వహిస్తూ ఇటీవలే ఆకస్మికంగా మరణించిన ఉపాధ్యాయురాలి కుటుంబ సభ్యులకు జహీరాబాద్ ప్రాంత పిఆర్ టియు టిఎస్ నాయకులు లక్షా రూపాయల చెక్కును అందజేశారు. జహీరాబాద్ మండలం రాయి పిల్లి (డి) గ్రామ మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఆ పాఠశాల ఎస్ జీటీ ఉపాధ్యాయు రాలు వై విజయ పిల్లలకు బోధిస్తూనే, ఆకస్మికంగా మరణించిన విషయం అందరికి తెలిసిందే. ఆమె పిఆర్ టియు టిఎస్ సభ్యురాలుగా ఉన్నందున ఆ సంఘం జహీరాబాద్ డివిజన్ పిఆర్ టియు టిఎస్ నాయకులు, జిల్లా సంఘం అధ్యక్షులు మాణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభువుల సహకారంతో సంఘం సభ్యుల ద్వారా సేకరించిన మొత్తం ఒక లక్షా రూపాయల చెక్కును ఆమె కుటుంబ సభ్యులకు అప్ప గించారు. పిఆర్ టియు టిఎస్ జహీరాబాద్ రూరల్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎంఆర్ సీ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఈ చెక్కును ఆమె కుటుంబ సభ్యులకు (భర్త శ్రీనివాస్, కొడుకు చక్రధర్) పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్ర మంలో సంగారెడ్డి జిల్లా పిఆర్ టియు టిఎస్ గౌరవాధ్యక్షులు డాక్టరు తులసిరామ్ రాథోడ్, జహీరాబాద్ రూరల్ అధ్యక్షులు ఎస్ బాగయ్య, ప్రధాన కార్యదర్శి ఎం అశోక్, జహీరాబాద్ అర్బన్ అధ్యక్షులు శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి తుకారామ్ చవ్వాణ్, మొగుడంపల్లి మండల పిఆర్ టియు టిఎస్ అధ్యక్షులు అర్జున్ చవ్వాణ్, ప్రధాన కార్యదర్శి ఆనంద్ తో పాటు పిఆర్ టియు టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వరాలు, అమర్ నాథ్ రెడ్డి, పిఆర్ టియు టిఎస్ రాష్ట్ర కార్యదర్శి స్వామిదాస్, పిఆర్ టియు టిఎస్ నాయకులు మొహమ్మద్ హుస్సేన్, కిషన్ చవ్వాణ్,నాగరాజ్, దళ్ సింగ్, జి రమేశ్, బి వసంత్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రులను కలసిన ఎస్సీ కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ వై నరోత్తం

జహీరాబాద్ జూన్ 7 మనం న్యూస్: రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, రాష్ట్ర రెవిన్యూ, హోం శాఖల మాజీ మంత్రి మొహమ్మద్ మహమూద్అలీ లను రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ మాజీ ఛైర్మన్ వై నరోత్తం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారంనాడు నరోత్తం నేరుగా హైదరాబాద్ వెళ్లి, ముందుగా తన్నీరు హరీష్ రావుకు ఆ తర్వాత మహమూద్ అలీని వేర్వేరుగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ నేత, పార్టీ నాయకులు భాస్కర్, కె మల్లేష్, తదితరులు ఉన్నారు.



# తాగునీటి సమస్యకు పరిష్కారం

**స్వంత డబ్బులతో పైపులు వేసిన వార్డు సభ్యుడు**

నంగునూరు, జూన్ 07 మనం న్యూస్:-సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెటలోని మూడో వార్డులో వార్డు సభ్యుడు మిట్టపల్లి బాలరాజు స్వంత డబ్బులతో పైపులను కొని మోటారుకు బిగించి తాగునీటి సమస్యను పరిష్కరించారు. తాగునీటిని సరఫరా చేసే బోర్ మోటారు పైపులు పాడవడంతో నీటి సరఫరాకు ఇబ్బంది కలుగుతోంది. వేసవి ముదరడంతో మూడవ వార్డులో తీవ్ర ఎద్దడి నెలకొంది. దీంతో వార్డు సభ్యుడు మిట్టపల్లి బాలరాజు తన సొంత డబ్బులతో పైపులను కొని ఆదివారం మోటారుకు బిగించారు. దీంతో మంచినీటి సరఫరాను ఆదివారం కొబ్బరికాయ కొట్టి పునరుద్ధరించారు. మంచినీటి సమస్య తలెత్తడంతో వెంటనే చర్యలు తీసుకున్న



మూడో వార్డు సభ్యుడు బాలరాజును పలువురు అభినందించారు. మూడో వార్డు ప్రజలు బాలరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి శనిగరం స్వాతి బాబు, ఉప సర్పంచ్ విక్రమ్ పాల్గొని మూడో వార్డు సభ్యుడు మిట్టపల్లి బాలరాజు చేసిన మంచి నీటి సరఫరా ఏర్పాట్లను అభినందించారు. చేర్యాల మల్లేశం, పుర్ర రాజు, బోదాసు కనకయ్య, ముష్మీర్ పరశురాములు, కలకుంట్ల తిరుపతి, కలకుంట్ల రాజు ఎరుకల శంకరయ్య,మూడో వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**రెండు దశాబ్దాల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు**

**ఒకే వేదిక పై చిన్ననాటి మిత్రులు**

మనం న్యూస్ రేగోడ్ మే 07:- రేగోడ్ మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004-2005 సంవత్సరంలో పదవ తరగతి బ్యాచ్కు చెందిన పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఆనాడు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులు నాగేశ్వర రావు, దయానంద్, బేతయ్య, మోహన్, రాములు టీచర్లను పూర్వ విద్యార్థులు పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించి ఉపాధ్యాయుల ఆశీర్వాదం తీసుకున్నారు. నాడు ఒకే తరగతి గదిలో ఒకే బెంచి పై కూర్చుని ఉపాధ్యాయుడు చెప్పే పాఠాలు విన్న విద్యార్థులంతా నేడు వివిధ రంగాల్లో వివిధ ప్రాంతాల్లో స్థిరపడి వారంతా ఒకే వేదిక పై చిన్ననాటి స్నేహితులను కలుసుకోవడానికి దూర ప్రాంతాల నుంచి తరలివచ్చారు. 21 సంవత్సరాల తర్వాత ఒకచోట కలుసుకున్న స్నేహితులు తాము చదువుకున్న రోజులను గుర్తు చేసుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఆ రోజుల్లో ఒకచోట చదువుకున్న నేడు ఎక్కడెక్కడో స్థిర ఎడ్డ అందరం కలిసి మెలిసి ఒకరి కష్టసుఖాలను మరొకరు పంచుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యా ర్థులు రాజు యాదవ్, దేవేందర్, బాబా, సురేందర్, సతీష్, నాగేష్, మహేష్, అంజి, నవాజ్, నాగేందర్, చారి, సంగమేశ్వర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.





# క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయి

జహీరాబాద్ జూన్ 7 మనం న్యూస్: క్రీడలు మానసికొల్లాసానికి దోహదపడతాయని ఆచార్య గ్రూప్ ఆఫ్ ఇన్సిటిట్యూట్ డైరెక్టరు, శేఖాపూర్ గ్రామ మాజీ సర్పంచి ప్రతినిధి గడ్డమీది శ్రీనివాస్ రెడ్డి అన్నారు. క్రీడాల్లో గెలుపు ఓటములు సహజమని, గెలిచినా వారు పొంగిపోకుండా ఓడినవారు కృంగిపోకుండా ముందుకు సాగి కఠోర శ్రమతో ముందుకు వెళ్లాలని ఆయన చెప్పారు. జహీరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఛాంపి యన్స్ లీగ్1 (2026) క్రికెట్ పోటిల్లో భాగంగా టోర్ని నిర్వహిస్తున్న నిర్వాహకుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన  మ్యాన్ అఫ్ ది మ్యాచ్ అవార్డును అందజేయడం జరిగింది. అనంత రం జరిగిన సమావేశంలో పాల్గొన్న  జి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జహీరాబాద్ ఛాంపియన్స్ ట్రోఫీ పేరిట ఖిజర్ యాఫై స్థానిక క్రీడాకారులను ప్రోత్సహించి టోర్ని నిర్వహించడం అభినందనీయ మని ప్రశంసించారు.ఈ కార్యక్ర మంలో టోర్నమెంట్ నిర్వాహకులు సయ్యద్ అర్ఫాత్, ముతబ్బీర్ పటేల్, ఇలియాజ్ ఆలం, మొహమ్మద్ సలీమ్, మొహమ్మద్ అల్తాఫ్, జర్నలిస్టు అబ్దుల్లా సిద్ధిఖీ,  తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**గుమ్మడిదల బిజెపి అధ్యక్షుడు  : ఐలేష్**




గుమ్మడిదల ( మనం న్యూస్ ) జూన్ 7 : బిజెపి పార్టీ బలోపేతానికి గుమ్మడిదల మండలంలోని ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని మండల బిజెపి అధ్యక్షుడు కావాలి ఐలేష్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం నాడు కార్యాలయంలోని శక్తి కేంద్రాల ఇన్చార్జులు, బూత్ అధ్యక్షుల మధ్య తీర్మాన అంశాలపై ఆయన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఐలేష్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త పదవులే ముఖ్యమని అనుకోకుండా పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేసి పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండాలని అలాంటివారికి పార్టీలో గుర్తింపు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ఉపాధ్యక్షుడు సంజీవ, మండల ప్రధాన కార్యదర్శి రాజు, మండల బూత్ అధ్యక్షుడు ముత్యాల గౌడ్, భాగయ్య, రాగుల సంతోష్, గంగా గౌడ్, నరసింపా, లింగం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వ జగద్రక్షకుడైన శ్రీమహా విష్ణువే ప్రజాపతి: విభిషణ్ దాస ప్రభుజీ





జహీరాబాద్ జూన్ 7 మనం న్యూస్: సర్వ జగద్రక్షకుడైన శ్రీ మహా విష్ణువే ప్రజాపతి అని, ఆయనే సమస్త లోకాలకు, సమస్త సౌందర్యాలకు పతిగా ఉన్నాడని సంగారెడ్డి జిల్లా మండలం కేంద్రమైన కంది గ్రామ హరేకృష్ణ మందిరం, అక్షయ పాత్ర బాధ్యులు విభిషణ్ దాస ప్రభుజీ అన్నారు. మేధా సంపత్తి కలిగిన మనుజు లందరూ సంకీర్తన యజ్ఞం ద్వారా సర్వ ప్రయోజనాలు పొందవచ్చని కూడా ఆయన చెప్పారు. జహీరా బాద్ హరేకృష్ణ మూమెంట్ వారి ఆధ్వర్యంలో జహీరాబాద్ పట్టణంలోని ఎస్ బి హెచ్ కాలనీలోని హనుమాన్ మందిరం లో 210వ నగర సంకీర్తన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సత్సంగ సభలో శ్రీమద్భగవద్గీత  కర్మ యోగంలోని 10వ శ్లోకాన్ని సోదాహరణంగా వివరించారు. ప్రస్తుత కలియుగంలో విష్ణు ప్రీత్యర్థమై యజ్ఞములు నిర్వహించడం సాధ్యం కాదు కాబట్టి హరినామ సంకీర్తన చేయడమే యజ్ఞ ఫలాలను అందిస్తుందన్నారు. శ్రీ చైతన్య మహాప్రభు యుగజనుల ఉద్ధారమునకై హరేకృష్ణ మహామంత్ర సంకీర్తన యజ్ఞం ప్రవేశ పెట్టారని తద్వారా శ్రీ కృష్ణ భక్తి రసభావన ద్వారా ఆధ్యాత్మికతను పెంపొందించు కోవచ్చని సెలవిచ్చారు. శ్రీ కృష్ణుడే చైతన్య మహాప్రభు రూపంలో అవతరించి హరేకృష్ణ మహా మంత్ర సంకీర్తన యజ్ఞం రూపొందించడం జరిగిందని వెల్లడించారు. ప్రతీ భక్తుడు యజ్ఞం ద్వారా సర్వ ప్రయోజనాలు పొందవచ్చనే విషయం భగవద్గీత 9వ అధ్యాయం 14వ శ్లోకం స్పష్టం చేస్తుందని ఆయన గుర్తు చేశారు.

**జహీరాబాద్ లో జూలై 18న జగన్నాథ్ రథయాత్ర...**

జహీరాబాద్ పట్టణంలో జూలై 18న జగన్నాథ్ రథయాత్ర కార్యక్రమం నిర్వహించేందుకు సన్నాహాలు ప్రారంభించాలని విభిషన్ దాస ప్రభుజీ పిలుపునిచ్చారు. రథం రూపకల్పనతో పాటు రథయాత్ర నిర్వహణ కోసం చేపట్టవలసిన కార్యక్రమాలపై హరేకృష్ణ మూమెంట్ బాధ్యులకు సూచనలిచ్చారు.  భక్తుల సమీకరణ, యాత్ర రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని కోరారు. జహీరాబాద్ తో పాటు హుగ్గెల్లి గ్రామంలోనూ రథయాత్ర చేపట్టేందుకు అవసరమైన ప్రణాళిక రూపొందించాలని కోరారు.అంతకు ముందు హనుమాన్ మందిరంలో హరేకృష్ణ మహామంత్ర జపం, శ్రీల ప్రభుపాదులవారి ప్రార్థన, శ్రీకృష్ణ గీతాలతో సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వస్తిక్ రెస్టారెంట్, మహీంద్రా పారడైజ్ యాజమాన్యం మహేందర్ గోడకే ప్రసాద వితరణ చేశారు.

**హుగ్గెల్లి లోనూ ఘనంగా పల్లె సంకీర్తన...**

జహీరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామంలోనూ ఆ గ్రామ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 175 వ పల్లె సంకీర్తన ఘనంగా జరిగింది. గ్రామస్థులు, భక్తులు, చిన్నారులు గ్రామ ఆంజనేయ స్వామి మందిరం నుండి శ్రీ కృష్ణ కీర్తనలు ఆలపిస్తూ శోభాయాత్ర నిర్వహించారు. జూలై 26 న ఉదయం నిర్వహించనున్న జగన్నాథ్ రథయాత్ర నిర్వహణ కోసం సమాయత్తం కావాలని పల్లె సంకీర్తన బాధ్యులు పిలుపు నిచ్చారు. జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్, హుగ్గెల్లి పల్లె సంకీర్తన ఆధ్వర్యంలో సంయు క్తంగా నిర్వహించనున్న ఈ కార్యక్రమం విజయవంతం కోసం పరిసర ప్రాంత గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించవలసిందిగా వారి సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

# కాంట్రాక్టర్ నిర్వాకంతో వలస కార్మికుల శ్రమ దోపిడీ

**కాగితాలకే పరిమితమైన కార్మిక చట్టాలు**

**కాంట్రాక్టర్ల తీరుపై చర్యలు తీసుకోవాలని కోరుతున్న కార్మికులు**

ఐడిఏ బొల్లారం ,జూన్,07;(మనం న్యూస్): నిరక్షరాస్యులైన వలస కార్మికుల శ్రమ దోపిడిని కాంట్రాక్టర్లు దోచేస్తున్నారు. బొల్లారం పారిశ్రామిక వాడలోని ఒడిశా కు చెందిన కాంట్రాక్టర్ నిర్వాకం పై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సదరు కాంట్రాక్టర్ ఒకే పరిశ్రమపై లేబర్ లైసెన్స్ పొంది నాలుగైదు పరిశ్రమలలో మ్యాన్ పవర్ సమకూరుస్తూ కార్మికుల శ్రమను దోపిడీ చేస్తుండడం జరుగుతుందని కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సదరు కాంట్రాక్టర్ ఉత్తరప్రదేశ్,ఝార్ఖండ్ రాష్ట్రాలకు చెందిన నిరక్షరాస్యులు అయిన కార్మికులను ఉపాధి పేరిట పారిశ్రామిక వాడకు తీసుకొచ్చి పరిశ్రమల్లో పనుల్లో పెట్టి దర్జాగా కార్మికులకు చెందాల్సిన ఈఎస్ఐ,పిఎఫ్, వారాంతపు సెలవులు, బోనస్ తదితర సౌకర్యాలను ఏమాత్రం ఇవ్వకుండా స్వాహా చేస్తున్నట్లు కార్మికులు వాపోతున్నారు. ఇటీవల ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనాలను ప్రకటించినా ఇక్కడ మాత్రం కాగితాలకే పరిమితమైనట్లు కనిపిస్తున్నాయి. పూర్తిగా శ్రమ దోపిడీ చేస్తూ కొంతమంది కాంట్రాక్టర్లు వలస కార్మికుల నిస్సహాయతను సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తూన్న వీరి తీరిపై  సంబంధిత ఫ్యాక్టరీస్ ఆఫ్ ఇన్స్పెక్టర్ అధికారులు, కార్మిక శాఖ అధికారులు తక్షణమే ఇలాంటి వ్యక్తులపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని పారిశ్రామికవాడలోని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

**మండల వ్యవసాయ శాఖ అధికారి: డి శ్రీనివాసరావు**

గుమ్మడిదల ( మనం న్యూస్ ) జూన్ 7  : గుమ్మడిదల మండలంలోని ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి డి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ రిజిస్ట్రేషన్ చేయించని ఎడల ప్రభుత్వము నుండి రావలసిన వివిధ పథకాలు ఆగిపోయే అవకాశం ఉందని, ఎరువులు పొందడంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. రైతులు తమ యొక్క ఆధార్ కార్డు మరియు ఆధార్ లింకు ఉన్న సెల్ ఫోన్ తీసుకొని తమ కార్యాలయంలో ఏ ఈ ఓ ని లేదా మీ దగ్గరలో ఉన్న మీసేవ కేంద్రాలలో సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని పేర్కొన్నారు. సోమవారం నాడు బొంతపల్లి,నల్లవల్లి గ్రామాలలో గ్రామసభ అనంతరం రిజిస్ట్రేషన్లు చేయడం జరుగుతుందని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇంతవరకు రిజిస్ట్రేషన్ చేయని రైతుల జాబితాను విడుదల చేశామని తెలిపారు.

# తుమ్మనపల్లిలో పిచ్చికుక్క హల్చల్.. ప్రజల్లో భయం

ఝరాసంగం. జూన్. 07. మనం. న్యూస్: ఝరాసంగం మండలంలోని తుమ్మనపల్లి గ్రామంలో పిచ్చికుక్క ప్రజలపై విరుచుకుపడింది. ఒక్కసారిగా ఐదుగురిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. గాయపడిన వారిలో గ్రామానికి చెందిన విష్ణువర్ధన్ రెడ్డి,,చెంటప్ప. రిజ్వానబేగం. యేసప్ప .ఉన్నారు.

శనివారం సాయంత్రం బొజ్జ నాయక్ తాండాకు చెందిన విశాల్ అనే యువకుడిపై దాడి చేసిన పిచ్చికుక్క, ఆదివారం ఉదయం తుమ్మనపల్లి గ్రామంలో సంచరిస్తూ అకస్మాత్తుగా మరికొందరిపై దాడి చేసింది. ఈ ఘటనలో బాధితులకు ముక్కు, నోరు, చేతులు మరియు శరీరంలోని పలు భాగాల్లో తీవ్ర గాయాలయ్యాయి.

సమాచారం అందుకున్న స్థానికులు వెంటనే బాధితులను ఝరాసంగం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ప్రథమ చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం జహీరాబాద్ ప్రాంతీయ ఆసుపత్రికి రిఫర్ చేశారు. వైద్యుల సూచన మేరకు కొంతమంది బాధితులను తదుపరి చికిత్స కోసం హైదరాబాద్కు తరలించినట్లు తెలిసింది.

ఝరాసంగం మండలంలో పిచ్చికుక్కల దాడులు తరచూ జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో బర్దిపూర్, ఝరాసంగం, బొజ్జ నాయక్ తాండా, కుప్పనగర్ తదితర గ్రామాల్లో కూడా కుక్కల దాడులు జరిగినప్పటికీ సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో సంచరిస్తున్న వీధి కుక్కల నియంత్రణకు వెంటనే చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

ఈ సందర్భంగా ఝరాసంగం మండల వైద్యాఅధికారి డాక్టర్ రమ్య మాట్లాడుతూ, వర్షాకాలంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జూన్ 15,నుంచి పాఠశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో తల్లిదండ్రులు చిన్నారులను స్వయంగా పాఠశాలకు తీసుకెళ్లడం, తీసుకురావడం మంచిదని తెలిపారు. వీధి కుక్కల విషయంలో పిల్లలు ప్రత్యేక జాగ్రత్తలు పాటించేలా చూడాలని ఆమె సూచించారు.

# అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడిగా బొగ్గుల సురేష్ విజయం



గజ్వేల్, 07 జూన్ 2026 : సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ నూతన పాలకవర్గ ఎన్నికలు ఆదివారం అత్యంత హోరాహోరీగా సాగాయి. ఈ ఎన్నికల్లో బొగ్గుల సురేష్ విజయం సాధించి, నూతన అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.

ఉపాధ్యక్షుడు: జగ్గయ్యగారి శేఖర్
ప్రధాన కార్యదర్శి: అయిత సత్యనారాయణ
సహాయ కార్యదర్శి: తూమ్ గోపి
కోశాధికారి: నారాయణరెడ్డి

అయ్యప్ప స్వామి ఆలయ నూతన కమిటీగా ఎన్నికైన బొగ్గుల సురేష్ బృందాన్ని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్, మున్సిపల్ మాజీ చైర్మన్లు రాజమౌళి, గాడిపల్లి భాస్కర్, 2వ వార్డు కౌన్సిలర్ గోలి మమత సంతోష్ ఘనంగా శాలువాలతో సత్కరించి, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ అయ్యప్ప ఆలయాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఆలయ శాశ్వత సభ్యులను, భక్తులను కలుపుకొని పోతూ ఆలయ అభివృద్ధికి కృషి చేసి మంచి పేరు తెచ్చుకోవాలని, అయ్యప్ప స్వామి అనుగ్రహం అందరిపై ఉండాలని వారు కోరారు. అనంతరం నూతన ఆలయ కమిటీ అధ్యక్షుడు బొగ్గుల సురేష్ మాట్లాడుతూ మాపై నమ్మకంతో అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు అని, అయ్యప్ప స్వామి ఆలయ సేవలో, అభివృద్ధిలో మేము ఎల్లప్పుడూ ముందుంటామన్నారు. నూతన కార్యవర్గం విజయం సాధించినందుకు ఆలయ శాశ్వత సభ్యులు, భక్తులు, స్థానిక నేతలు పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.



## అంగరంగ వైభవంగా అట్టహాసంగా ఆనందోత్సాహల నడుమ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సిద్దిపేట రిపోర్టర్, జూన్07 మనం న్యూస్: మందపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2002-2003 ఎస్ఎస్సీ బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థులు 23 ఏళ్ల అనంతరం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఉపాధ్యాయులను సన్మానించి తమ జీవితాల్లో వారి పాత్రను గుర్తుచేసుకున్నారు. ఇలాంటి సమ్మేళనాలు పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య బంధాలను మరింత బలోపేతం చేస్తాయని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ, విద్యార్థి దశలో ఏర్పడిన స్నేహబంధాలు జీవితాంతం నిలిచిపోతాయని అన్నారు. పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు చేయూతనివ్వాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదివిన రోజులు, ఉపాధ్యాయుల బోధనలు, సహచరులతో గడిపిన మధుర క్షణాలను గుర్తుచేసుకుంటూ విద్యార్థులు భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, స్నేహ సమ్మేళనం, ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. ఇలాంటి పూర్వ విద్యార్థుల సమావేశాలు స్నేహాన్ని, అనుబంధాలను మరింత బలోపేతం చేస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు. ఆర్గనైజింగ్ కమిటీ:- గౌసుల శివాజీ,మొహమ్మద్ ఆరిఫ్,పీ.స్రవంతి, జీ.శివాజీ,శ్యామ్ ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరుపుకున్న బిఆర్ఎస్ నాయకులు మొహమ్మద్ సలీమ్ జన్మదిన వేడుకలు





జహీరాబాద్ జూన్ 7 మనం న్యూస్: జహీరాబాద్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ యువజనమ విభాగం యువ నాయకులు మొహమ్మద్ సలీమ్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపు కోవడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని అతనికి పూలమాలలు శాలువాలు వేసి ఘనంగా సన్మానించి, శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ వై నరోత్తం సమక్షంలో జరిగింది. నరోత్తం నేతృత్వంలో సలీం జన్మదిన కేక్ ను కట్ చేసి ఘనంగా జన్మదిన వేడు కలను జరుపుకోవడం జరిగింది,ఈ కార్యక్రమంలో శివకు మార్, ఎస్.గోపాల్, ఎం. మల్లేష్, ఎండి ఆలీ, చెంగల్ జైపాల్, సి సంగ మేశ్వర్, కె మల్లేష్, తదితరులు పాల్గొ న్నారు.






## క్రైస్తవ మైనారిటీ కో-ఆర్డినేటరు ఆస్మా తబస్సుంకు ఘనసన్మానం

జహీరాబాద్ జూన్ 7 మనం న్యూస్: జహీరాబాద్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు రాష్ట్ర క్రైస్తవ మైనారిటీల కో-ఆర్డినేటరు డాక్టరు ఆస్మా తబస్సుంకు క్రైస్తవ మైనారిటీల కో-ఆర్డినేటరుగా నియమించినందుకు గాను ఆమెకు జిబి గార్డెన్ మెమోరియల్ మెథడిస్టు సెంట్రల్ చర్చి కమిటీ వారు, హోసన్నా మినిస్ట్రీస్ సంఘం వారు ఘనంగా సన్మానించడం జరిగింది. పాస్టర్ల ప్రత్యేక ప్రార్థనలతో, చర్చి పెద్దలు, కమిటీ సభ్యులు, డబ్ల్యూఎస్.సి.ఎస్ కమిటీ వారు సంఘస్తులు ఆస్మాకు శాలువా పుష్పగుచ్ఛంతో సత్కరించి, ఆమె కొత్త బాధ్యత కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రైస్తవ సమాజానికి సేవ చేయడంలో ఆమెకున్న నిబద్ధతను వారు ప్రశంసించారు. జహీరాబాద్ అసెంబ్లీలోని క్రైస్తవ మైనారిటీల సంక్షేమం కోసం ఆమె చిత్తశుద్ధితో పనిచేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.ఆస్మా మాట్లాడుతూ పథకాలపై అవగాహన కల్పించడం, అర్హత ఉన్న ప్రతి క్రైస్తవ కుటుంబానికి విద్య, స్వయం ఉపాధి, జీవనోపాధి కోసం ప్రభుత్వ సహాయం అందేలా చూడటం తాను ప్రాధాన్యత నిస్తామని అన్నారు. ఈ బాధ్యతను నిజాయితీగా నెరవేర్చడానికి సమాజం యొక్క ప్రార్థనలు, సహకారాన్ని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో చర్చి పెద్దలు సత్యానందం, నిరంజన్, దేవదాస్, వినయ్ కుమార్, లాజర్, ప్రభాకర్, మోసెస్, తబిత, రోజీ సోలమన్, రజిని రాణి, సంఘం బాధ్యులు, కుల పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



## పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలకు నిరసనగా ఆందోళన

**సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలకు నిరసనగా ఆందోళన చేపట్టారు**



హుస్నాబాద్ జూన్ 7 మనం న్యూస్: పెరుగుతున్న ఇంధన ధరలు సామాన్య ప్రజలపై తీవ్ర భారం మోపుతున్నాయని ఆరోపిస్తూ రోడ్డుపై వంట పొయ్యి ఏర్పాటు చేసి వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు.

గ్యాస్ సిలిండర్ ధరలు సామాన్యులకు అందని ద్రాక్షలా మారాయని, పెరుగుతున్న ధరలతో మధ్యతరగతి, పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని కాంగ్రెస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.

కేంద్ర ప్రభుత్వం వెంటనే పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పోలీసులు పరిస్థితిని పర్యవేక్షించారు.



## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్ బాలరాజు

అక్కన్నపేట మండలం జూన్ 07 మనం న్యూస్: హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండలంలోని కట్కూర్ గ్రామానికి సి ఆర్ ఆర్ గ్రాంట్ కింద రూ. 12 లక్షల విడుదల కాగా సీసీ రోడ్డు పనులు ఆదివారం ప్రారంభించినట్లు గ్రామ సర్పంచ్ బాలరాజు తెలిపారు. గ్రామ అభివృద్ధి పనులలో భాగంగా సీసీ రోడ్డు పనులు ప్రారంభించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాలరాజు మాట్లాడుతూ.... గ్రామాన్ని అని రంగాల్లో తీర్చిదిద్దడానికి శాయశక్తుల కృషి చేస్తున్నానని తెలియజేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటేష్, వార్డు మెంబర్లు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.